

కింది స్థాయి అధికారులపై చర్యలు

ప్రజాశక్తి కడప అర్బన్

స్పందన ఫిర్యాదులపై స్పందించని కిందిస్థాయి అధికారులపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు కోరారు. శుక్రవారం కలెక్టర్ విజయ్‌రామరాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, టిడిపి నాయకుడు లక్ష్మిరెడ్డి, సిపిఎం నగర కార్యదర్శి ఎ. రామమోహన్, జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు ఉబ్బు రాము, అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సి.ఆర్.వి. ప్రసాద్, లోక్‌సత్తా నాయకులు దేవర శ్రీకృష్ణ, మైనారిటీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్పందన సమస్యలు పరిష్కరించాలని అధికారులు ఆదేశించిన కిందిస్థాయి అధికారులు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కోదండ రాముడి కల్యాణం విజయవంతానికి కృషి

నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలి
ఏర్పాట్ల పురోగతిపై జెసి, టిటిడి జెఇఒ సమీక్ష

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

జిల్లా, టిటిడి అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లకు తావు ఇవ్వకుండా ఏప్రిల్ 5న శ్రీసీతారాముల కల్యాణాన్ని విజయవంతం చేయాలని జెసి సాయికాంత్‌వర్మ, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం సంబంధితాధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవనం సమావేశపు హాలులో శిక్షణ కలెక్టర్ రాహుల్ మీనా, కడప, బద్వేలు ఆర్‌డిఒలు ధర్మచంద్రా రెడ్డి, వెంకటరమణలతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై అధికారులతో పనుల పురోగతిపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ శ్రీ సీతారాములవారి కల్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లను ప్రణాళికా సిద్ధం చేయాలన్నారు. పనులపై ఆయా అధికారులకు కేటాయించిన విధులను కట్టుదిట్టంగా, పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఆయా విభాగాలకు సంబంధించి అధికారులు ప్రత్యేక టీములుగా సమన్వయంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలన్నారు. హెల్ప్‌డెస్కులు, సైన బోర్డులు, సైన్‌బోర్డులు, పారిశుధ్యం, విఐపి పాసులు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రథమ చికిత్స కేంద్రాలు, ఆర్‌టిసి బస్సులేర్పాటు చేయాలన్నారు. ఈనెల 31లోగా ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని, ఏప్రిల్ 1వ తేదీ నుండి రిహార్సల్స్ చేయాల్సి ఉంటుందని సంబంధిత అధికారులను ఆదేశించారు. టిటిడి ఇఒ మాట్లాడుతూ టీటీడీ అధికారులు, జిల్లా లోని అన్ని విభాగాల అధికారులను సమన్వయం చేసుకుని కల్యాణ వేదిక వద్ద సిసి కెమెరాలు, కంట్రోల్ రూమ్, బ్యారికేడ్లు, గ్యాలరీలు, విద్యుత్ ఇతర పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెలాఖరులో మరోసారి పనుల పురోగతిపై క్షేత్ర స్థాయి సమీక్ష నిర్వహించనున్నట్లు ఏఈవో వివరించారు. ఎఎస్‌పి తుషార్ డూడీ మాట్లాడుతూ శ్రీ కోదండరామస్వామి కల్యాణానికి గత ఏడాది కంటే అధికమంది బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎక్కడ భద్రతా అంశంలో రాజీపడకుండా పకడ్బందీ భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పార్కింగ్, సిసి కెమెరాలు , కంట్రోల్ రూం నిర్వహణకు సంబంధించిన సిబ్బంది రెండు రోజుల ముందు నుంచే విధుల్లో ఉంటారన్నారు. అనంతరం శ్రీ కోదండరామస్వామి వారి ఆలయం వద్ద అర్చకులు ఘనంగా పూర్ణకుంభంతో అధికారులకు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలుచేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కల్యాణ వేదిక వద్ద జరుగుతున్నపనులను పరిశీలించి సూచనలు, సలహాలిచ్చారు.


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జెసి సాయికాంత్‌వర్మ

మాతృ మరణాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి

వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశంలో కలెక్టర్

ప్రజాశక్తి - కడప అర్బన్


మాట్లాడుతున్న కలెక్టర్

వైద్యులు అంకిత భావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించినప్పుడే ప్రసూతి సమయంలో మాతృ, శిశు మరణాలను అరికట్ట గలమని, మాతృ మరణాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ వి.విజయ్ రామ రాజు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో కలెక్టర్ అధ్యక్షతన మండల వైద్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు డిఆర్‌ఒ గంగాధర్ గౌడ్, డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రసూతి మరణాల రేటును 0 శాతానికి తీసుకువచ్చేందుకు వైద్యాధికారులు, అంగన్వాడీ, ఆరోగ్యకార్యకర్తలు ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా అంకిత భావంతో పని చేయాలని ఆదేశించారు. పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలలో వైద్యాధికారులు క్రమం తప్పకుండా వారి పరిధిలోని అంగన్వాడీ, సచివాలయ కేంద్రాలలో నమోదైన గర్భిణులు, బాలింతల వివరాలను తెలుసుకోవాలన్నారు. గర్భిణీల ఆరోగ్యం పట్ల మెడికల్ ఆఫీసర్, అంగన్వాడీ సూపర్ వైజర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. బాలింతలు, గర్భిణులు ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండల వైద్యాధికారి ఆ మండలంలోని గ్రామపంచాయతీలు, సచివాలయాలు, పిహెచ్‌సి, ఎఎన్‌ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కలిగి ఉండాలన్నారు. గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లల అందుతున్న పౌష్టి కాహారం వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. చిన్నపిల్లల్లో వ్యాధులను గుర్తించి వారికి విటమిన్లను అందించే విధంగా చర్యలు చేపట్టా లన్నారు. బిపి, షుగర్ వ్యాధులున్న వారికి తగిన వైద్యం అందేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు, కలెక్టరేట్ ఎఒ విజయ్ కుమార్, మండల వైద్యాధికారులు పాల్గొన్నారు.

తాగునీరు, పారిశుధ్యంపై దృష్టి సారించాలి

జల్ జీవన్ మిషన్ లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి కనెక్షన్ సదుపాయం కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలను మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని విసి హాలులోల్ జీవన్ మిషన్ ద్వారా జిల్లాలో అమలవుతున్న శుద్ధ తాగు నీటి సరఫరా పనుల పురోగతిపె జెసి సాయికాంత్ వర్మ, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనాలతో కలిసి ఆయా గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా శుద్ధ తాగునీటి సరఫరా చేయా లన్నారు. గ్రామ సచివాలయాల వారీగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి పథకాల అమలు పని తీరును మెరుగు పరిచేందుకు క్రమం తప్పకుండా తాగునీటి నాణ్యతా పరీక్షలను నిర్వహించాలని క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జగనన్న కాలనీల్లో తాగునీటి సరఫరా, డ్రెయినేజీ సిస్టమ్ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని రకాల పిడబ్ల్యుఎస్, ఎంపిడబ్ల్యూఎస్, డిపి స్కీములు, సీపీడబ్ల్యూఎస్ స్కీముల నిర్వహణను పటిష్టం చేయాలన్నారు. ప్రతి ఒక్క ఇంటికీ మంచినీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ వీరన్న ఇఇలు, డిఈలతో పాటు అన్ని మండల ఎఇఇలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి ఎస్.కవిత

నీటి వనరుల పరిరక్షణ ముఖ్యం : జడ్జి

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

నీటి వనరులను పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కవిత అన్నారు. శుక్రవారం మండలంలోని మద్దిమడుగులో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ నీటి దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేశారు. నీటి వనరులను పరి రక్షించుకోవడం అందరి బాధ్యత, నీటిని వృథా చేయరాదని, నీటిని కలుషితం చేయకుండా తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. భారత రాజ్యాంగం దేశ పౌరులకు అందించిన ప్రాముఖ్యమైన హక్కు జీవించే హక్కు. స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు పొందడం కూడా ఈ హక్కులో భాగమే అని వివరించారు. ఉచిత న్యాయ సహాయం గురించి తెలియజేశారు కార్యక్రమంలో ప్యానల్ న్యాయ వాది చంద్ర కాంతమ్మ, టెలిలా న్యాయవాది అరుణకుమారి, ప్రజలు పాల్గొన్నారు.

జగన్‌ను విశ్వసించే పరిస్థితి లేదు

కడప అర్బన్ : రాష్ట్ర ప్రజలు జగన్ పాలనను విశ్వసించే పరిస్థితి లేదని, సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి గెలవడం ఖాయమని, అందుకు నిదర్శనం పట్టభద్రుల ఎన్నికలే అని పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం గాయత్రి టవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులకు బి ఫామ్ ఇచ్చినా తమ వద్దు బాబోయ్ అనే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. పడి లేచిన కెరటం తెలుగుదేశం పార్టీ అన్నారు. జగన్ నియంతృత్వ ధోరణితో ఆ పార్టీ ఎమ్మెల్యేలలో ఆయన పట్ల వ్యతిరేకత మొదలైందన్నారు. 108 నియోజకవర్గాల్లో ప్రజలు వైసిపికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారని, మూడు శాసనసభ, శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ డంకా మ్రోగించడం శుభ పరిణామం అన్నారు. ఎన్నికల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థులు గెలవడంతో వైసిపి శాసనసభ్యులు 150 మంది స్వాతంత్రం వచ్చినట్లు సంబర పడుతున్నారని తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసిపికి వ్యతిరేకంగా ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. అనంతరం పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి గెలిచినందుకు నాయకులు కార్యకర్తలు శ్రీనివాసరెడ్డితో కేక్ కట్ చేయించి విజయ సంబరాలు జరుపుకున్నారు.

ఎస్ఐ, హోమ్‌గార్డు కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లా పోలీసు కార్యాలయంలో ఎఆర్ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన ఎక్కల దేవీప్రసాద్ కుటుంబానికి ఎస్‌పి అన్బురాజన్ రూ.2 లక్షల ఆర్థిక సాయాన్ని, రూ.25 వేల ఫ్లాగ్ ఫండ్ మొత్తాన్ని చెక్కు రూపంలో శుక్రవారం 'జిల్లా పోలీస్ కార్యాలయంలో మృతుడి సతీమణి లెక్కల దేవిప్రకాశమ్మకు అందజేశారు. అనారోగ్యంతో మరణించిన హోంగార్డ్ జి.నందకిషోర్ సతీమణి జి.కృష్ణ కుమారికి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి హోమ్‌గార్డు కుటుంబాల యోగక్షేమాలు వివరించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో డిపిఒఎస్‌ఒ ఎన్. జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ మహజబీన్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

ప్రజాశక్తి - కమలాపురం

పట్టణంలో ఉచిత డ్రైవింగ్ నేర్చుకునే వారు ట్రాఫిక్ రూల్స్ ప్రత్యేక దృష్టి పెడితే సులువుగా లైసెన్స్‌కు ఉత్తీర్ణత సాధిస్తారని కడప ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసులు ప్రసాద్ తెలిపారు. శుక్రవారం లక్ష్మి దుర్గా టెక్నికల్ డ్రైవింగ్ స్కూల్‌లో సీడ్ ఆర్థిక సహకారంతో అభయ ఫౌండేషన్, మదర్ థెరిసా సేవాసమితి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ స్కూల్ శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఎల్ఆర్ అనేది పర్మనెంట్ లైసెన్స్ కాదని చెప్పారు. డ్రైవింగ్ నేర్చుకుంటున్న సమయంలో సహనంతో మెలకువలను నేర్చుకోవాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ డ్రైవింగ్ చేసినప్పుడే ప్రమాదాన్ని నుంచి బయటపడొచ్చు అన్నారు. మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయకుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు 15 మంది యువకులకు ఎల్ఎల్ఆర్ అందాయన్నారు. నెల రోజుల తర్వాత లైసెన్స్ కూడా ఇప్పిస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ దుర్గ టెక్నికల్ డ్రైవింగ్ స్కూల్ అధినేత సుబ్బరాజు పాల్గొన్నారు.


ఎల్ఎల్ఆర్ అందజేస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు

11 మంది అంతర్ జిల్లా గంజాయి ముఠా అరెస్టు

23.95 కిలోల గంజాయి, రెండు బైకులు, ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు చేస్తున్న 11 మంది అంతర్ జిల్లా ముఠాను పోలీసులు అరెస్టు చేశారని ఎస్‌పి అన్బురాజన్ పేర్కొన్నారు. శుక్రవారం పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు త్రీ టౌన్ పీఎస్ పరిధిలో నలుగురు, మైదుకూరు అర్బన్ పరిధిలో నలుగురు, అట్లూరు పరిధిలో ఇద్దరు, పులివెందుల పరిధిలో ఒకరిని అరెస్టు చేశారని పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి 23.95 కిలోల గంజాయి, రెండు బైకులు 7 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న వారే గాక, చిన్న చిన్న పొట్లాల్లో విక్రయిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసినట్టు తెలిపారు. అరెస్టు అయిన నిందితుల సమాచారంతో మరికొందరిపై నిఘా ఉంచామని పేర్కొన్నారు. గంజాయి దాచి ఉంచినా, కొన్నా, అమ్మినా, అక్రమ రవాణా చేసినా, అందుకు సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పదే పదే గంజాయి నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని తెలిపారు. గంజాయి వినియోగిస్తున్నవారికి రిహాబిలిటేషన్ సెంటర్‌లో కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పారు. విద్యా సంస్థల వద్ద మహిళా పోలీసులతో నిఘా ఉంచామని పేర్కొన్నారు. ప్రజలు గంజాయి విక్రయాలు, వినియోగించే వారి సమాచారం డయల్ 100 లేదా, ఎస్‌పి ఫోన్ నంబర్ 9440796900కు ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్‌పి తుషార్ డూడి ప్రొద్దుటూరు ఎఎస్‌పి ప్రేర్ణా కుమార్, ఫ్యాక్షన్ జోన్ డిఎస్‌పి చెంచుబాబు, మైదుకూరు డిఎస్‌పి వంశీధర్ గౌడ్, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ రాజా ప్రభాకర్, మైదుకూరు అర్బన్ సిఐ చలపతి, ప్రొద్దుటూరు త్రీ టౌన్ సిఐ నారాయణ యాదవ్, పులివెందుల అర్బన్ సి.ఐ రాజు, బద్వేలు రూరల్ ఎస్.ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు. సిబ్బందిని ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులు అందజేశారు.


మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి అన్బురాజన్

రవాణా రంగ పరిరక్షణకై చలో ఢిల్లీ : సిఐటియు

ప్రజాశక్తి- కడప అర్బన్

రవాణా రంగ కార్మికులైన ఆటో, లారీ, జీపు, మినీ వెహికల్స్ ప్రయివేట్ పాఠశాల బస్సు, ప్రజా సరుకు రవాణా చేసే డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని, రవాణా రంగ కార్మికుల సంక్షేమానికై ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించనున్నామని, రవాణా రంగ డ్రైవర్లు వేలాదిగా హాజరై జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నెముక ఎలాగో ప్రజా, సరుకు రవాణా చేస్తూ దేశ ప్రజల అవసరాలు తీరుస్తున్న రవాణా రంగ డ్రైవర్లు కూడా దేశానికి వెన్నెముక లాంటి వారే అన్నారు. అలాంటి డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని చెప్పారు. డ్రైవర్లందరికీ పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద బీమా, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనే డిమాండ్లతో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మోటార్ యాక్ట్ సవరణ బిల్లును తీసుకువచ్చి రాష్ట్రాలను అమలు చేయాలని ఆదేశించడం వల్ల అనేక రాష్ట్రాలు ఈ బిల్లును వ్యతిరేకించినా మన జగన్ ప్రభుత్వం మాత్రం ఆగమేఘాల మీద జీవో 21 పేరుతో రవాణా రంగంపై రుద్దడంవల్ల అధిక పెనాల్టీలు, జరిమానాలు, చలానా ధరలు భారీగా పెరిగాయని తెలిపారు. పోలీస్ అధికారులకు టార్గెట్లు నిర్ణయించడం వల్ల ఈ– చలానా పేరుతో ఏ చిన్న తప్పిదం జరిగినా డ్రైవర్లు, ఓనర్ల నుంచి వేలాది రూపాయలు వసూలు చేసుకుని రాష్ట్ర ఖజానాను నింపుకోవడమే ప్రభుత్వ విధానమా? సిఐటియు నగర కార్యదర్శి పి.సుబ్బయ్య అన్నారు. రవాణా రంగాన్ని నిర్వీర్యం, పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు, స్పేర్ పార్ట్స్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరగడం వల్ల వాహనాలకు బాడుగలు లేక, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఫైనాన్స్ కంతులు చెల్లించలేక వాహనాలను అమ్ముకునే పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఆటో నాయకులు విజయ్ మాట్లాడుతూ ప్రమాద బీమా సౌకర్యం లేకపోవడంవల్ల డ్రైవర్లకు ప్రమాదాలు జరిగిన, మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎలాంటి భరోసా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. వారి సంక్షేమం కోసం రూ.50 వేల కోట్లు ప్రభుత్వం తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ చలానా పేరుతో ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకై ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం కోసం మండలాలలో రవాణా రంగ పరిరక్షణ చైతన్య సమావేశాలు జయప్రదం చేసి రవాణా రంగ కార్మికుల సత్తా చాటాలని కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు రాజేష్ ,దాదాపిరు ,మౌలాలి, నరేష్, మౌలా పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ

ప్రజాశక్తి-కడప సిటీ

పేదలకు మెరుగైన వైద్యం అందించాలని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ పేర్కొన్నారు. స్థానిక రిమ్స్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసుకున్న వైద్య విద్యార్థులకు సర్వజన ఆస్పత్రి ఆవరణలో 2కె17 బ్యాచ్‌కు చెందిన కాన్విగేషన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నెల్లూరు నారాయణ మెడికల్ కళాశల ఫిజియాలజీ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ నీలోఫర్ ఆస్పత్రి, హైదరాబాద్ డాక్టర్ సంతోష్‌కుమార్ హాజరయ్యారు. విశిష్ట అతిథిగా హాజరైన వెంగమ్మ మాట్లాడుతూ ఎంబిబిఎస్ పూర్తి చేసుకుని వెళ్తున్న వారు ఉన్నత చదువులు చదివి మంచి వైద్యులుగా ఎదగాలని ఆకాక్షించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా చదువుకున్న వైద్య కళాశాలను మాత్రం మరువకూడదని తెలిపారు. పేదలకు అంకింతభావంతో ఉచిత సేవలు అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం వైద్య విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ, సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌సి హోదా తీర్మానంపై కృతజ్ఞతలు

కడప : దళిత క్రైస్తవులకు ఎస్‌సి హోదా కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మల్లెం విజయభాస్కర్ కృతజ్ఞతలు తెలి పారు. 26సంవత్సరాలుగా దళిత క్రైస్తవులకు హోదా కల్పించాలని కోరుతూ శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తున్న ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రదర్ గద్దపాటి విజయరాజు వారి బృందం విన్నవించామని ఇప్పుడు శాసనసభలో ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి యావత్ క్రైస్తవ లోకం తరపున ప్రత్యేకించి దళిత క్రైస్తవుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.


అతిథులను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని రిటైర్డ్ తెలుగు అధ్యాపకులు నాగప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం గురుకుల విద్యాపీఠ్ 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ, యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు కాన్వకేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు, క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు కోసం పాటుపడాలని చెప్పారు. యూకేజీ, ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎవిఆర్ విద్యాసంస్థల చైర్మన్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ వీర కుమారి, సిఇఒ వివేకానంద, పల్లవి, ఏడీ చంద్రమోహన్, ప్రధానోపాధ్యాయులు ముని చంద్ర, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎర్ర బ్యాడ్జీలతో నిరసన

కడప అర్బన్ : కడప రీజినల్ వ్యాప్త ఉద్యోగుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం రీజినల్ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కడప డిపో ఎదుట ఫస్ట్ సర్వీసు నుంచి ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. టీ విరామ సమయంలో గేట్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎంయు కడప రీజినల్ డిపో, గ్యారేజ్ కమిటీలు, కార్యక్రమంలో భాగస్వాములయ్యాయి. కడప రీజినల్ ప్రెసిడెంట్ నాగముని, రీజినల్ సంయుక్త కార్యదర్శిలు దాస్, రహమతుళ్ళ, కడప డిపో కార్యదర్శి శ్రీను, ప్రెసిడెంట్ జయరామ్, కోశాధికారి టీమ్ బాషా,గ్యారేజ్ కార్యదర్శి బాషా,అసిస్టెంట్ సెక్రెటరీలు రాయుడు, జబ్బార్, మున్నా, పయాజ్, వరదా రెడ్డి ,శ్రీధర్, నాగరాజు, మహేశ్, నాగరాజు పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డిని సన్మానించిన యువత

కడప అర్బన్ : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి గెలుపులో కీలక బాధ్యత నిర్వహించిన పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డిని 'శ్రీనివాస రెడ్డి యువసేన' శుక్రవారం సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం సీనియర్ నాయకులు మొహిద్దిన్ సాబ్, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియాఉద్దిన్, నగర ఉపాధ్యక్షులు మహమ్మద్ షా, మైనారటీ నాయకులు సయ్యద్ నాయబ్, యువసేన సభ్యులు జహీర్, బాబి,షేక్షా, సూర్య, నిసార్, సుహైల్, యుసుఫ్, తాజు పాల్గొన్నారు.


ప్రమాదంలో ఉపాధి హామీ చట్టం : వ్య.కా.స

ప్రజాశక్తి- పోరుమామిళ్ల టౌన్

ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించనున్నామని, కూలీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం బద్వేల్ డివిజన్ అధ్యక్షులు ఎన్. వీరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవనంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టం నేడు ప్రమాదంలో పడిందని, పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాని సర్వనాశనం చేసేందుకు ప్రయత్నిస్తుందని వాపోయారు. వ్యవసాయంలో పనులు తగ్గిపోవడం వల్ల చాలా మంది పేదలు వీధిన పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పనులు పెంచాల్సింది పోయి తగ్గించారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కోసం రూ. 2.40 కోట్లు కేటాయించాలని , 200 రోజుల పని దినాలు పెంచాలని చెప్పారు. కూలి రూ.600 పెంచాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని, మిగులు భూములను పేదలకు వెంటనే పెంచి పెట్టాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీల అమలు వంటి అంశాలను డిమాండ్ చేస్తూ ఢిల్లీలో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కె. సత్యమయ్య, జె. బాలుడు వి.నరసింహులు, బి. సుబ్బరాయుడు పాల్గొన్నారు.

డిసిఎడబ్ల్యూ కో-ఆర్డినేటర్‌గా విష్ణు మోహన్‌రావు

ప్రజాశక్తి - కడప



జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఉమెన్ కో–ఆర్డినేటర్‌గా కళ్యాణదుర్గం విష్ణు మోహన్‌రావు నియమితులయ్యారు. శుక్రవారం వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలోని జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన క్రికెట్ అపెక్స్ సంఘం సమావేశంలో సభ్యులు ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భగా విష్ణుమోహన్‌రావు మాట్లాడుతూ జిల్లాలో మహిళా క్రికెట్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. బాలికలలో దాగివున్న క్రికెట్ నైపుణ్యాన్ని గుర్తించి, ప్రతిభను వెతికి తీసి వారిని మంచి క్రికెటర్లుగా తీర్చి దిద్దుతామని తెలిపారు. జిల్లా మహిళా జట్ల ఎంపికలలో నిష్పక్షపాతంగా వ్యవహరించి మంచి ప్రతిభ ఘనపరిచిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామని తెలిపారు. బాధ్యతలు అప్పగించిన క్రికెట్ అపెక్స్ కౌన్సిల్ సభ్యులందరికీ, ముఖ్యంగా జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. భరత్‌రెడ్డి, కార్యదర్శి ఎ. రెడ్డి ప్రసాద్, డిసిఎఎస్ ఖాజా మైనుద్దీన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం

పోరుమామిళ్ల టౌన్ : నిత్యం పోరుమామిళ్ళకు అనేక అవసరాల కోసం వస్తున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని పోరుమామిళ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం పోరుమామిళ్లలోని గాంధీ బొమ్మ సర్కిల్‌లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఈవో సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు సీత వెంకటసుబ్బయ్య, ఇమామ్ హుస్సేన్, కృష్ణారెడ్డి, లేథ్ మిషన్ షరీఫ్, ప్రొఫెసర్ బాష, గురప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పివిఎన్ ప్రసాద్

బద్వేలు : స్టేట్ బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు శుక్రవారం బద్వేల్ పట్టణంలో ఉత్కంఠంగా న్యాయవాదుల సంఘం ఎన్నికలు జరిగాయి. న్యాయవాదుల ఎన్నికలలో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పి.వి.ఎన్ ప్రసాద్, జనరల్ సెక్రటరీగా సూర్యనారాయణ రెడ్డి, ట్రెజరర్‌గా టి. సురేష్ బాబు ఓటింగ్ ద్వారా గెలుపొందారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన పి.వి.ఎన్ ప్రసాద్‌ను పలువురు న్యాయవాదులు శాలువా, పూలమాలతో సత్కరించారు. నూతన బార్ అసోసియేషన్ కమిటీ గెలిపించిన ప్రతి న్యాయవాదికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అనురాధ గెలుపు హర్షణీయం

కడప అర్బన్ : చేనేత వర్గానికి చెందిన పంచుమర్తి అనురాధ శాసనమండలి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అనూహ్య విజయం సాధించడం హర్షణీయమని టిడిపి పద్మశాలీ సాధికార సమితి, రాష్ట్ర సభ్యులు, మాసా కోదండరామ్ అన్నారు. శుక్రవారం టిడిపి జిల్లా కార్యాలయంలో కేక్‌కట్ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి హాజరయ్యారు. వేడుకల్లో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్ యాదవ్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కోయలకుంట్ల శ్రీనివాసులు, రాష్ట్ర టిఎన్‌టియుసి నాయకులు శ్రీను, కడప జిల్లా యాదవ సాధికార సమితి కన్వీనర్ సుబ్బారాయుడు యాదవ్, కడపజిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి పీర్ల గంగాధర్ యాదవ్, కడప మార్కెట్ యార్డు కమిటీ మాజీ డైరెక్టర్ ఖాసీం, కమలాపురం బిసి సెల్ అధ్యక్షుడు గంగాధర్ యాదవ్, టీడీపీ నాయకులు బొజ్జ ఓబయ్య యాదవ్, బాలక్రిష్ణ, కుమార్, శివయ్య, వేంకట సుబ్బయ్య, సుబ్బారావు పాల్గొన్నారు.

మసీదుల వద్ద మౌలిక వసతులు కల్పించాలి

బద్వేలు : బద్వేల్ పట్టణంలోని మసీదులు, ఈద్గాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, బద్వేల్ పట్టణ ఆవాజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సత్తార్ , అన్వర్‌బాష మాట్లాడుతూ పట్టణంలో 18 మసీదులు, ఒక ఈద్గా ఉన్నాయని చెప్పారు. ఇస్లామ్ మతస్థులు అత్యంత పవిత్రంగా నిర్వహించే రంజాన్ మాసం ఈనెల 24 నుంచి ప్రారంభమైనదని, ధనికులుగా ఉన్న ముస్లిములు పేదవారికి ఈ మాసంలో దానధర్మాలు చేస్తారని, ఉపవాస సమయంలో ప్రజలు సెహ్రీ, ఇఫ్తార్ చేస్తారని, సామూహిక ప్రార్థనలకు, సాయంత్రం ఉపవాస దీక్ష అనంతరం ఇఫ్తార్ విందుకు మసీదులకు అధిక సంఖ్యలో వస్తారని, వీరి కోసం మంచినీళ్లు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, పారిశుధ్యం, వీధిలైట్లవంటి వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ డివిజన్ కార్యదర్శి మస్తాన్ , ఉపాధ్యక్షులు దావూద్, ఆటో యూనియన్ కార్యదర్శి రమణయ్య , ఆవాజ్ నాయకులు, మొహమ్మద్ అలీ, హుస్సేన్, నాగూర్ పాల్గొన్నారు.

కెనరా బ్యాంకు సౌజన్యంతో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక కెనరా బ్యాంకు ఆవరణలో శుక్రవారం కెనరా బ్యాంకు సౌజన్యంతో వెలుగు మహిళా మండలి సమాఖ్య ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలి వేంద్రాన్ని మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, ఎంపిడిఒ రమణారెడ్డి, బ్యాంకు మేనేజర్ కృష్ణారెడ్డి, ఎపిఎం ఇబ్రహీం ప్రారం భించారు. కార్యక్రమంలో వెలుగు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. **ఖాజీపేట :** వేసవి దృష్ట్యా బాటసారుల దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషకరమని ఎంపిడిఒ శివరామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పుల్లూరు సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి వెంకటసుబ్బారెడ్డి, వైసిపి నాయకులు ఇరగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మున్వర్ హుస్సేన్, సర్పంచు ఏసురత్నం, ఉప సర్పంచు హాఫీజుల్లా, సచి వాలయ కార్యదర్శి శ్రీనివాసులు, ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **చాపాడు :** మండలం సమాఖ్య కార్యాలయం వద్ద, నాలుగు రోడ్ల కూడలి వద్ద శుక్రవారం చలివేద్రం ఏర్పాటు చేశారు. మండల సమాఖ్య వద్ద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. నాలుగు రోడ్ల కూడలిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇఒపిఆర్‌డి రాధాకృష్ణవేణి మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ రాజశేఖరరెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ కల్మేష్, సర్పంచు మహబూబ్ బీ, ఎపిఎం వెంకటరమణ, సచివాలయం సిబ్బం ది, మండలం సమాఖ్య అధ్యక్షురాలు జానమ్మ, మండలం వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. **వేంపల్లె :** వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగ పడుతాయని ఎంపిడిఒ మల్లికార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎంపిడిఒ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎపిఎం బాలస్వామి, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు..

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

పులివెందుల రూరల్ : అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పులివెందుల డిఎస్‌పి శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని ఎర్రగుడిపల్లెలో శుక్రవారం డిఎస్‌పి శ్రీనివాసులు, అర్బన్ సిఐ రాజు, ఎస్ఐలు చిరంజీవి, హుస్సేన్ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పట్టణంలో అనుమానాస్పద ప్రాంతాలను పరిశీలించారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చాలని డివైఎఫ్ఐ వినతి

జమ్మలమడుగు రూరల్ : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఆర్చి కోసం తవ్విన గుంతలు ప్రజలకు అసౌకర్యంగా ఉన్నాయని, వాటిని పూడ్చాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ కోరారు. ఆ మేరకు శుక్రవారం స్థానిక తహశీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పేరు కోసం నూతన ఆర్చి నిర్మాణానికి 20 రోజులు క్రితం గుంతలు తీశారన్నారు. రోజులు గడిచే కొద్దీ తవ్విన గుంతలు స్థాని కులకు ఇబ్బందిగా మారాయన్నారు. ముఖ్యంగా బస్సు స్టాపింగ్ అక్కడే ఉండడంతో ప్రజలకు అసౌకర్యంగా ఉందన్నారు. రాత్రివేళ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏదైనా ప్రమాదం జరుగక ముందే చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. ఇందుకు తహశీల్దార్ స్పందిస్తూ చర్యలు త్వరగా చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్‌కుమార్, నాయకులు కృష్ణారెడ్డి, రవి పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- పంటలను పరిశీలించిన భూపేష్‌రెడ్డి

పెద్దముడియం : అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని సుద్దపల్లె గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న, నూగు, మిరప, తెల్లకుసుమ, కొర్ర, కంది, పంట పొలాలను సుద్దపల్లె, జంగాలపల్లి, జె.కొట్టాలపల్లె, పాలూరు, గ్రామల రైతులతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ పంటలను నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, బయపురెడ్డి, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూరత్ కోర్టు తీర్పు దురదృష్టకరం : పిసిసి

వేంపల్లె : కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ సూరత్ మెజిస్ట్రేట్ కోర్టు తీర్పు ఇవ్వడం దురదృష్టకరమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయమై పైకోర్టుకు అప్పీల్‌కు పోనున్నట్లు తెలిపారు. పై కోర్టులో శిక్ష రద్దు అవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తీర్పు మరుసటి రోజే లోక్‌సభ సెక్రటేరియట్ రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ అనర్హత సర్క్యులర్ పంపడం అన్యాయమన్నారు. ఇది రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యగా ఆయన పేర్కొన్నారు.

ప్రతి ఇంటి వద్దకూ రేషన్ బండి వెళ్లాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రేషన్ పంపిణీ చేసే ఆపరేటర్లు రేషన్ బండిని ప్రతి ఇంటి వద్దకు తప్పనిసరిగా తీసుకెళ్లాని తహశీల్దార్ మాధవకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం ఎండియు ఆపరేటర్లు, డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బియ్యం పంపిణీలో అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. తూకాలు కూడా సక్రమంగా ఇవ్వాలని ఆపరేటర్లకు సూచించారు. ఎవరైనా రేషన్ ఇవ్వలేదని ఫిర్యాదు చేస్తే వారిని తొలగిస్తామన్నారు. లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్యూటీ గోవింద్ మోరే, ఆర్ఐ సుజిత్ పాల్గొన్నారు.

మార్కెట్ గేటు వసూళ్ల టెండర్ నేటికి వాయిదా

ఎర్రగుంట్ల : నగర పంచాయతీ పరిధిలోని 2023-24 సంవత్సరానికి సంబంధించి దినసరి మార్కెట్ గేటు వసూళ్లకు సంబంధించి శుక్రవారం టెండర్ నిర్వహించారు. ఇందుకు సంబంధించి ఇద్దరు కాంట్రాక్టర్లు మాత్రమే డిపాజిట్‌ను డిడిల రూపంలో చెల్లించి పాల్గొన్నారు. ప్రభుత్వం వారి పాట రూ.15,33, రూ.700గా మొదలుపెట్టారు. వచ్చిన ఇరువురు కాంట్రాక్టర్లు పాట పాడకపోవడంతో మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్ శనివారం సాయంత్రం నాలుగు గంటలకు మళ్లీ టెండర్ నిర్వహిస్తామని తెలిపారు.

శ్రీనాథ్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం కొవరంగుట్టపల్లి గ్రామం లో ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి భౌతికకాయం వద్ద పులివెందుల నియోజకవర్గం ఇన్‌ఛార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ శ్రీనాథ్‌రెడ్డి అనేక పత్రికలలో పనిచేసే అందరి మన్ననలు పొం దారన్నారు. ప్రము ఖులు, నాయకులు, పాత్రికేయులు నివాళు లర్పించారు.

సమస్యలపై దశలవారీగా పోరాటాలు



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వీరనాల శివనారాయణ

ప్రజాశక్తి - మైలవరం

చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాబోవు రోజుల్లో దశలవారీగా పోరాటాలు సాగిస్తామని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివనారాయణ తెలిపారు. వేపరాల గ్రామంలో శుక్రవారం ఆయన ఇంటింటికీ తిరిగి చేనేత కార్మికులచే సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివనారాయణ మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నిర్విరామ పోరాటాలు సాగిస్తోందన్నారు. చేనేత పింఛన్, ఇంటి స్థలాలు, గుర్తింపు కారులు, కరెంటు 200 యూనిట్ల వరకు ఉచితం వంటి అనేక పోరాటాలు సాగించి పరిష్కరించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీలలో చేనేతకు ఇచ్చిన 1.50 సెంట్ల స్థలం ఏ మాత్రం సరిపోదని, మగ్గం కూడా పట్టదని ఒక్కొక్కరికి ఐదు సెంట్ల స్థలం ఇవ్వాలన్నారు. నేతన్న నేస్తం బేషరతుగా అందరికీ ఇవ్వాలన్నారు. గుర్తింపు కార్డులు అధికారులు ఇవ్వడం లేదని, దీంతో ముద్ర రుణాలకు వారు నోచుకోవడంలేదన్నారు. అధికారులు జాప్యం లేకుండా అందరికీ చేనేత గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. మన సంఘాన్నా బలోపేతం చేసుకుని సమస్యల పరిష్కారానికి ఐక్యంగా రాజీలేని పోరాటాలు సాగిద్దామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పల్లా లక్ష్మినారాయణ, సంజీవ రాయుడు,శ్రీనివాసులు, మోహన్, బుజ్జులు పాల్గొన్నారు.

ప్రతిభ సాధిస్తే ఇంటర్ విద్య ఉచితం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

తన తండ్రి చల్లా శివరామయ్య జ్ఞాపకార్థం 2023-2024 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 90 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటే మొదటి పదిమంది విద్యార్థులకు ఉచిత ఇంటర్ విద్య అందిస్తానని సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజగోపాల్ యాదవ్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా విద్యా అర్హత కలిగి ప్రభుత్వ స్కూళ్లలో చదివి విద్యలో 90 శాతం పైగా మార్కులు సాధించిన విద్యార్థులను భావన జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో వారు ఏ గ్రూపు తీసుకున్నా ఉచిత విద్య అందిస్తామని వివరించారు. ప్రతి విద్యార్థికి పది లాంగ్ నోట్ పుస్తకాలు ఉచితంగా తామే అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రొద్దు టూరు నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు నందిని క్లాత్ మార్కెట్ రెండో ఫ్లోర్ రూమ్ నెంబర్ 8 సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో గానీ, 98497 64579 నంబర్‌ను గానీ సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంవి శ్రీని వాసులు, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, కాటం వీరయ్య, ఆర్. నాగప్రసాద్, ఏసునాథ్‌రెడ్డి, ముడియం శేషాద్రి, గంగాధర్ యాదవ్, వద్ది హరి నాథ్, రవి ప్రసాద్‌రెడ్డి, సంజీవరెడ్డి, శేషు నాయుడు, నాగాయపల్లి షరీఫ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చల్లా రాజగోపాల్ యాదవ్

అవగాహనతో క్షయ వ్యాధిని నివారించొచ్చు

ప్రజాశక్తి - కడప అర్బన్/కడప

కరోనానంతరం టిబి వ్యాధి పెరుగుతోందని, నియంత్రించాలంటే అవగాహన అవసరమని ఐఎంఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించారు. క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ తెలియజేసే పోస్టర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ, జిల్లా క్షయ నివరణధికారి డాక్టర్ ఖాదర్ వలీ, విడుదలచేశారు.కార్యక్రమంలో భాగంగా క్షయ రోగుల కు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఎంఎ కార్యదర్శి డాక్టర్ వినయ్, ఎఆర్టఇ సెంటర్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గురవయ్య పాల్గొన్నారు. **ఆర్ట్స్ కళాశాల** ఎన్ఎస్ఎస్ యూనిట్ - 3 ఆధ్వర్యంలో నగరంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు సాగింది. ఎర్రముక్కపల్లి కేంద్రంలో విద్యార్థులు అంగన్వాడీ కార్యకర్తలు, రిమ్స్ డాక్టర్లు, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యారులు క్షయ వ్యాధి నివారణ నినాదాన్ని వినిపించారు. ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పురుషుల కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై. సావిత్రి, ఇన్‌ఛార్జి డిఎంహెచ్ఒ ఉమామహేశ్వర కుమార్, ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ విజయ లక్ష్మి, ప్రభుత్వ పురుషుల కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు. **బి కోడూరు:** క్షయ వ్యాధిని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఉదయ్‌కుమార్, డాక్టర్ వినీత్‌రాజ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయవ్యాధి నివారణపై అవగాహన కార్యలీ నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు విలియం నాగే శ్వరరావు, సచివాలయం ఎఎన్ఎం సిబ్బంది ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **వల్లూరు :** పరిశుభ్రతతోనే క్షయ వ్యాధి దూం ˆమవు తుందని వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. శుక్రవారం క్షయ వ్యాధి దినోత్సవం లో భాగంగా మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శివరామిరెడ్డి, సిహెచ్‌ఒ వేణుగోపాల్, టీబీ మమత స్టాఫ్ నర్స్ అనిత, సూపర్‌వైజర్ సునీల్, ఎఎన్ఎం నీలావతి , శ్రీదేవి, ప్రజలు పాల్గొన్నారు. **అట్లూరు :** ప్రపంచ క్షయ నివారణ దినో త్సవంలో భాగంగా స్థానిక పిహెచ్‌సి డాక్టర్ అమితాబేగం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ మురళీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. **వేంపల్లె :** అవగాహనాతో క్షయ వ్యాధిని నివారించవచ్చని డాక్టర్ మల్లేశ్వరమ్మ తెలిపారు. శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు వైద్య సిబ్బంది, శ్రీ చైతన్య విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ క్షయ లక్షణాలు కనిపించిన వారికి ప్రాథమిక దశలోనే గుర్తించి, ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి డిజిగేటెడ్ మైక్రోస్కోపీ కేంద్రాల్లో వైద్య పరీక్షలు చేయించాలని కోరారు. రోగ నిరోధక శక్తి చాలకపోవడంతో క్షయ బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ స్వాతిసాయి, డాక్టర్ నిజాముద్దీన్, డాక్టర్ తాజుద్దీన్, డాక్టర్ వైద్యనాథ్, హెల్త్ ఎడ్యుటర్ షఫీఉన్నిసా బేగం, టిబి సూపర్‌వైజర్ లక్ష్మితేజ, చైతన్య స్కూల్ విద్యార్థులు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా మనమందరం పనిచేయాలని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఫిక్ పాషా అన్నారు. శుక్రవారం వరల్డ్ టిబి డే సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి పాత బస్టాండ్‌లోని గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా వ్యాధి నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయాలన్నారు. డాక్టర్ సుజాత మాట్లాడుతూ గాలి ద్వారా క్షయ వ్యాధి వస్తుందన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా మాస్కులు ధరిం చాల న్నారు. డాక్టర్ చంద్రకళ మాట్లాడుతూ టిబి రోగులకు ప్రభుత్వం పౌష్టికాహారం అందించేందుకు రూ. 500 అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ ప్రతాప్‌కుమార్, డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, ప్రభుత్వాసుపత్రి వైద్యులు, స్టాఫ్ నర్సులు, టిబి సూపర్‌వైజర్లు చంద్రశేఖర్, రవిశంకర్, ల్యాబ్ అసిస్టెంట్లు రామచంద్ర, సునీల్, నందకిషోర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం :** జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా శుక్రవారం బి.మఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించి, క్షయ వ్యాధి నిర్మూలనపై నినాదాలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ పలనీరాజ్, హెల్త్ సూపర్‌వైజర్ ఎల్‌వి రమణమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ మాధవ, వెంకటసుబ్బయ్య, స్టాఫ్ నర్సులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **ఖాజీపేట :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ నియంత్రణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ర్యాలీ చేపట్టారు. డాక్టర్ ఎస్.ముబీన్ మాట్లాడుతూ క్షయ వ్యాధిపట్ల అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టిబి వ్యాధిని 2025 సం వత్సరానికి పూర్తిగా లేకుండా చేయాలని నిర్ణయించిందన్నారు. డాక్టర్లు ముబీన్, అయేషా సుల్తానా, సిహెచ్ఒ వెంకటసుబ్బమ్మ, మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, నాగభూషణం, ఎల్‌డి కంప్యూటర్ ఉదయ్‌కుమార్, ఫార్మసిస్ట్ కేశవయ్య, స్టాఫ్‌నర్స్ అనురాధ, ఆయుష్ శాఖ కాపౌండర్ శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **చాపాడు :** ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధిని త్వరగా గుర్తిస్తే రోగి సత్వరమే కోలుకుంటారని తెలిపారు. ఇతరులకు వ్యాపించకుండా అరికట్టవచ్చునని సూచించారు. ఈ వ్యాధి నివారణకు ఆరు నెలల వైద్యం సరిపోతుందన్నారు. డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ రెండు వారాలుగా దగ్గు, జ్వరం, ఛాతిలో నొప్పి, గళ్ళలో రక్తం పడుట, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకోవాలని కోరారు. నిర్లక్ష్యం చేయకూడదని సిబ్బందికి తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆరోగ్యశాఖ అధికారులు ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్ ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక డాక్టర్లు నాగార్జున, శ్రీనాథ్‌రెడ్డి, సూపర్వైజర్ ఓబులేసు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధు పాల్గొన్నారు. చిలంకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎఎన్ఎంలకు, ఆశా వర్కర్లకు శుక్రవారం అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. డాక్టర్ సురేష్మ, సాయిచరిత ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సిహెచ్ఒ రమాదేవి, విజయకుమారి, నాగమునిరెడ్డి, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** క్షయ వ్యాధి నివారణ మనందరి బాధ్యత అని ఆరోగ్యశాఖ జిల్లా ఇన్‌ఛార్జి డిప్యూటీ డిఎంహెచ్ఒ ప్రదీప్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సెల్వన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. 'క్షయ వ్యాధి ఓడిపోతుంది-దేశం గెలుస్తుంది' అనే అంశంపై అవగాహనా కల్పిస్తూ పులివెందుల ప్రాంతీయ ఆసుపత్రి నుండి పూల అంగళ్ల కూడలి వరకు ర్యాలీ చేశారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హిమబిందు, డాక్టర్ సెమీ ఉల్లా, డాక్టర్ శివశంకర్, నల్లపురెడ్డిపల్లి సిహెచ్ఒ కృష్ణవేణి, సూపర్‌వైజర్ సతీష్, టిబి సూపర్‌వైజర్ నాగుల నాయక్, టిబి కౌన్సిలర్ భాగ్యలక్ష్మి, టెక్నీషియన్ రాధ, పొగాకు కౌన్సిలర్ సుమలత పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** క్షయవ్యాధి అంటే భయపడాల్సిన అవసరం లేదని మున్సిపల్ మాజీ చైర్మన్ గురివిరెడ్డి అన్నారు. సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి(సిర్డ్స్) ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం టిబి వ్యాధికి డాట్ పథకం ద్వారా ఉచితంగా మం దులు ఇస్తున్నారన్నారు. సొసైటీ అధ్యక్షులు సుబ్బారెడ్డి మాట్లాడారు. ఆరోగ్య కార్యదర్శి రెబక, ఆశా కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలేవి?

- నిరసన వ్యక్తం చేసిన కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

అక్రమ కట్టడాలపై గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దీంతోపాటు తన 4వ వార్డుకు చెందిన అనేక సమస్యలను అధికారులకు తెలిపినప్పటికీ స్పందన కరువైందని కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి నిరసన వ్యక్తం చేశారు. ఒక దశలో అధికారుల నిర్లక్ష్యానికి తనను గెలిపించిన ప్రజల ముందు తలెత్తుకోలేకున్నానని, పరిస్థితి ఇలాగే కొనసాగితే తాను రాజీనామా చేస్తానని అన్నారు. స్థానిక సమావేశ మందిరంలో శుక్రవారం చైర్‌పర్సన్ లక్ష్మిదేవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరికూటి మాట్లాడుతూ తన వార్డులో ఓ అపార్ట్‌మెంట్ నుండి కింద పడి బాలుడు మృతి చెందాడని ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తెచ్చినా స్పందించకపోవడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులకు తొమ్మిది నెలలుగా బిల్లులు రావడంలేదన్నారు. ఇందుకు సమాధానంగా కమిషనర్ వెంకటరమణయ్య మాట్లాడుతూ సమావేశం అనంతరం తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కౌన్సిలర్ కమాల్‌బాషా మాట్లాడుతూ పార్కింగ్ రుసుం లోపల వసూలు చేస్తారో లేక బయట వసూలు చేస్తారో తెలపాలన్నారు. కౌన్సిలర్ జీలాన్‌బాష మాట్లాడుతూ 13,14,15వార్డులకు సంబంధించిన సచివాలయాలు ఇరుకు గదుల్లో ఉన్నాయని తెలిపారు. వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని 41 వార్డుల్లో చేసిన అభివృద్ధి పనుల నివేదికను తదుపరి సమావేశంలో సభ ముందు ఉంచుతామన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

పోషకాహారం తప్పనిసరి

ప్రజాశక్తి - చాపాడు

అప్పుడే పుట్టిన బిడ్డ నుండి అయిదేళ్ల వయసున్న పిల్లలకు పోషకాహారం తప్పనిసరిగా అందించాలని సిడిపిఒ శ్రీదేవి గర్భిణులు, బాలింతలకు సూచించారు. మైదుకూరు-1 సెక్టార్ మూలబాట వీధి సెంటర్‌లో శుక్రవారం బాలింతలకు, గర్భిణులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ అంగన్వాడీల ద్వారా మూడేళ్లలోపు పిల్లల పెరుగుదలకు బాలామృతం అందిస్తున్నామన్నారు. పోషకార పదార్థాలను అందిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుబ్బరత్నమ్మ, వరలక్ష్మి, రమాదేవి, సుగుణ, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం ప్రదర్శన

చాపాడు : స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 10 సంవత్సరాల బుడతడు నిరంతక్ కృష్ణ నూటికి పైగా దేశాలు నిమిషం వ్యవధిలో చెప్పి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. దేశం పటం చూస్తే చాలు దాని పేరు చెప్పగలడు. అలాంటి బాలమేధావిని ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వరించబోతోంది. సొంతంగా యాప్ రూపొందించిన ఈ చిన్నారి ఇప్పటికే ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నాడు. ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, స్టార్ కిడ్ అచీవర్, ఇండియన్ ప్రైమ్ ఐకాన్, విజన్-27 ఇలా ఎన్నో రికార్డ్స్‌ను అతి పిన్న వయసులో సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం ఆ ఘనత గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వరకూ చేరబోతోంది. పాఠశాల ప్రెసిడెంట్ డాక్టర్ వి.జయచంద్రారెడ్డి ప్రోత్సాహంతో, ఛైర్మన్ వి.లోహిత్‌రెడ్డి నిర్వహణలో ఈ చారిత్రక ఘట్టానికి అందరినీ భాగస్వాములు చేయడానికి 27న సోమవారం పాఠశాల ఆవరణలో సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.

బాలికా, శిశు సంరక్షణ అందరి బాధ్యత

ఎర్రగుంట్ల : సమాజంలో బాలికా, శిశు సంరక్షణ బాధ్యత అందరి బాధ్యత అని సమగ్రశిక్ష సెక్టోల్ అధికారులు ఎంఐఎస్, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ పి.లక్ష్మీ నరసింహరాజు, సమ్మిళిత విద్యా కో-ఆర్డినేటర్ ఎం.కేశవరెడ్డి పేర్కొన్నారు. బాలికలు చదువుకొని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. బాలికా శిశు సంరక్షణ ప్రోగ్రాంలో భాగంగా ఎర్రగుంట్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవరం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికలు రక్షించబడాల్సి ఉందన్నారు. జీవిత లక్ష్యాలు ఏమిటో పిల్లలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు వసుంధర దేవి, ఉపాధ్యాయులు, సిఆర్‌పి రాజు పాల్గొన్నారు.

బోయ, వాల్మీకి కులాలను గుర్తించిన సిఎం జగన్

పులివెందుల టౌన్ : బోయ, వాల్మీకులను గుర్తించి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఎస్‌టిలుగా చేస్తూ తీర్మానం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ న్‌రెడ్డిదేనని మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ఆర్థికంగా వెనుకబడి, ఒకే రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతంలో ఎస్‌టిలుగా, మైదాన ప్రాంతంలో బిసిలుగా పరిగణించబడుతూ ఉన్న బోయ, వాల్మీకి కులాలను ఎస్‌టిలుగా తీర్మానించి కేంద్రానికి పంపుతున్న జగన్‌కు వారి తరపున కృతజ్ఞతలు తెలిపారు . రాబోయే కాలంలో వాల్మీకి, బోయ కులాల వారు జగన్ వెన్నంటే ఉంటారని తెలిపారు.

ఎన్ఎంఎంఎస్‌లో సత్తా చాటిన బాలికలు

బ్రహ్మంగారిమఠం : మండలంలోని బాలికల హైస్కూల్ విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌లో ప్రతిభ చాటినట్లు తెలుగు ఉపాధ్యాయుడు లెక్కల కొండారెడ్డి తెలిపారు. 9 మంది విద్యార్థులకు ముగ్గురు అర్హతను సాధించారన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ద్వారా 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సంవత్సరానికి రూ.12,000 ప్రకారం విద్యార్థులకు ఇస్తారన్నారు. కె.జ్యోత్స్న, గురుపవిత్ర, కె.నవ్యశ్రీ ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులు వారిని అభినందించారు. విద్యార్థుల ఎంపికకు కృషి చేసిన తెలుగు ఉపాధ్యాయుడు లెక్కల కొండారెడ్డిని తోటి ఉపాధ్యాయులు అభినం దించారు. విద్యార్థులకు సహకరించిన సుజన, సుజాత ఉపాధ్యాయుల కృషి ఉంది.

మత్తులో జీవితాలు పాడు చేసుకోవద్దు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రజలు, విద్యార్థులు మాదకద్రవ్యాల మత్తులో పడి జీవితాలు పాడుచేసుకోవద్దని సెబ్ సిఐ రామాంజనేయులు తెలిపారు. పట్టణంలోని విద్యాధరి పాఠశాలలో శుక్రవారం మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు వాడడం వల్ల మీ జీవితాలతోపాటు కుటుంబాలు కూడా నాశనం అవుతాయన్నారు. మత్తులో నేరాలు చేసి సమాజంలో నేరస్తులుగా మారవద్దని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో మెజార్టీ సాధించాం : టిడిపి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రొద్దుటూరులో మెజార్టీ సాధించామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నా ఊపిరి ఉన్నంతకాలం టిడిపి పట్టణంలో గెలవనివ్వనని, ఎదగనీయమని ప్రగల్భాలు పలుకుతూ సవాలు విసిరిన శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఇప్పుడు సమాధానం ఇవ్వాలన్నారు. ఇప్పటి నుండి అయిన అధి కారులు నిబంధనల ప్రకారం వ్యవహరించి, ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటు పడాలని కోరారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతి రేకంగా పట్టభద్రులతోపాటు సాక్షాత్తు అసెంబ్లీలోనే అధికార పార్టీ అసమ్మతి శాసనసభ్యులు కూడా టిడిపి నాయకత్వాన్ని బలపరిచేలా క్రాస్ ఓటింగ్ చేసిన విషయంపై రాచమల్లు ఏమి సమాధానమిస్తారో చూడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. కార్యక్రమంలో తొండలదిన్నె షరీఫ్ పాల్గొన్నారు.

రేపు బిసి జనగణనపై రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో బిసిలు తీవ్రంగా నష్టపోతున్నారని బిసి సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ సోమా లక్ష్మీ నరసయ్య పేర్కొన్నారు. శివాలయం వీధిలోని బిసి సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగే బిసి జనగణన అవగాహన సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ బిసి కులగణన కోసం స్వాతంత్రం వచ్చినప్పటి నుండి డిమాండ్ చేస్తున్నా, ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా లెక్కలు సేకరించడం లేదన్నారు. బిసి కులగణన చేపట్టాలని దేశవ్యాప్తంగా ఉద్యమం నడుస్తోందన్నారు. ఇందులో భాగంగా ప్రొద్దుటూరులో బిసి కులగణనపై అవ గాహన సదస్సు నిర్వహి స్తు న్నామన్నారు. కార్యక్రమంలో బిసి సమాఖ్య నేతలు సందు శివ నారాయణ, బివి రాజు, గొడుగు గుర్రప్ప, కృష్ణయ్య యాదవ్, కాలే ఆనంద్, జింకా రాజశేఖర్ పాల్గొన్నారు.